# ఆంధ్రుల సాంఘిక చరిత్ర

1. 'పల్నాటి యుద్ధం' ఏ సంవత్సరంలో జరిగింది? **జ: క్రీ.శ. 1181-82**
2. ఆంధ్ర-కోస్తా మండలాలను మహమ్మదీ యుల పాలన నుంచి విముక్తి చేసిన ముసు నూరి ప్రోలయ నాయకుని రాజధాని?

**జ: రేకపల్లి దుర్గం (భద్రాచలం దగ్గర)**

3. క్రీ.శ.1337లో ఓరుగల్లును జయించి, 'ఆంధ్ర దేశాధీశ్వర', 'ప్రఖ్యాతాంధ్ర సుర త్రాణుడు' అనే బిరుదులు పొందిన రాజు?

**జ: ముసునూరి కాపయ నాయకుడు**

4. ముసునూరి వంశ రాజ్య స్థాపకుడు?

**జ: ముసునూరి ప్రోలయ నాయకుడు**

5. రాచకొండ, దేవరకొండలను రాజధాను లుగా పాలించిన రేచర్ల వెలమల (పద్మనా యకులు) వంశ మూల పురుషుడవెరు?

**జ: బేతాళరెడ్డి**

6. అవక్రవిక్రమ యశస్యంభావ్య, 'బాహార్గ లుడు' బిరుదులున్న ముసునూరి పాలకు డెవరు?

**జ: ముసునూరి ప్రోలయ నాయకుడు**

7. ఆంధ్ర దేశంలో క్రీ.శ.1323లో మహమ్మ దీయుల ఆక్రమణలు అభివర్ణించిన శాసనం? **జ: విలసతామ్రశాసనం**
8. మధ్యయుగ ఆంధ్రదేశ చరిత్రలో 'కులాం తర' భోజనాల(చాపకూడు)ను ఎవరు ప్రోత్సహించారు?

**జ: బ్రహ్మనాయుడు**

9. 'వెలుగోటి వారి వంశావళి' ప్రధానంగా ఏ వంశస్థులను ప్రస్తావిస్తుంది?

**జ: రేచర్ల పద్మనాయకులు**

10. రెడ్డిరాజులు - రేచర్ల వెలమల మధ్య అను సంధానకర్తగా ఎవరు వ్యవహరించారు?

**జ: శ్రీనాథుడు**

11. రెడ్డి రాజుల ప్రథమ రాజధాని?

**జ: 'అద్దంకి'**

12. రెడ్డి రాజుల రాజధానిని 'అద్దంకి' నుంచి కొండవీటికి మార్చిన వారు?

**జ: అనవోతారెడ్డి**

13. కర్పూర వసంత రాయుడిగా పేరొందిన రెడ్డి రాజు?

**జ: అనవేమారెడ్డి**

14. కొండవీటి దుర్గాన్ని నిర్మించిన రెడ్డి రాజు?

జ: **అనవోతారెడ్డి**

15. 'లకుమాదేవి' ఏ రాజు ఆస్థాన నృత్యకారిణి?

జ: **కొమరగిరిరెడ్డి**

16. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానకవి?

జ: **శ్రీనాథుడు**

17. 'పురిటి సుంకం', 'పొయ్యిల'పై పన్నులు విధించిన రెడ్డి రాజు?

జ: **రాచవేమారెడ్డి**

18. 'కాకతీయ రాజ్య స్థాపనాచార్య' అనే బిరుదు ఎవరికి ఉంది?

జ: **రేచర్ల ప్రసాదిత్యుడు**

19. శ్రీశైలం పాతాళగంగ, అహోబిలం దేవాల యానికి మెట్లు నిర్మించిన రెడ్డిరాజు?

జ: **ప్రోలయవేమారెడ్డి**

20. రెడ్డిరాజుల కులదేవత?

జ: **మూలగూరమ్మ**

21. రెడ్డిరాజుల లాంఛనం? **జ: ఎద్దు**

22. రెడ్డి రాజుల కాలంలో భూమిని కొలిచే సాధనం? **జ: గడ**

23. శ్రీనాథుడు ఏ రెడ్డిరాజు ఆస్థానంలో 'విద్యాధికారిగా' నియమితుడయ్యాడు?

జ: **పెదకోమటి వేమారెడ్డి**

24. 'సాహిత్య చింతామణి', 'సంగీత చింతా మణి' గ్రంథాలను ఎవరు రచించారు?

జ: **పెదకోమటి వేమారెడ్డి**

25. కాళిదాసు నాటకాలకు 'కుమారగిరి రాజకీయం' అనే పేరుతో సంస్కృత భాషలో వ్యాఖ్యానం రాసిన రెడ్డిరాజు?

జ: **కాటయవేమారెడ్డి**

26. కుమారగిరిరెడ్డి, సంస్కృత భాషలో 'వసంతరాజీయం' అనే గ్రంథాన్ని రచిం చాడు. ఇది ఏ అంశాన్ని విశదీకరిస్తుంది?

జ: **నాట్యశాస్త్రం**

27. శ్రీ కాళహస్తిలో 'పాతాళ గణపతి' గుహను ఎవరు నిర్మించారు?

జ: **అవచితిప్పయశెట్టి**

28. క్రీ.శ. 1410లో రాజమండ్రిలో 'మార్కం డేయస్వామి' ఆలయాన్ని ఎవరు నిర్మించారు?

జ: **మల్లాంబిక (కాటయ వేమారెడ్డి భార్య)**

29. రసార్ణవ సుధాకరం (అలంకార శాస్త్రం)

సంగీత సుధాకరం (నాట్యగ్రంథం) కువళయావళి (సంస్కృత నాటకం) వంటి గ్రంథాలు రచించిన రేచర్లరాజు ఎవరు?

జ: **సర్వజ్ఞ సింగభూపాలుడు**

30. 'సంతాన సాగరం' అనే పెద్ద తటాకాన్ని ఎవరు తవ్వించారు?

జ: **సూరమాంబ**
**(పెదకోమటి వేమారెడ్డి భార్య)**

31. ప్రబంధ పరమేశ్వరుడు, 'శంబుదాసుడు' అనే బిరుదులున్న కవి?

జ: **ఎర్రాప్రగడ**

32. స్వతంత్ర రెడ్డి రాజ్య స్థాపకుడు?

జ: **ప్రోలయ వేమారెడ్డి**

33. రెడ్డి రాజుల కాలంలో 'ముఖ్య గణాధి కారిని' ఏమని పిలిచేవారు?

జ: **కవిలె సంప్రతులు**

34. 'కావ్యాలంకార చూడామణి' రచయిత?

జ: **విన్నకోట పెద్దన**

35. రెడ్డి రాజుల కాలంలో 'నాణేలను' ఏ విధంగా పిలిచేవారు?

జ: **టంకాలు**

36. రెడ్డి రాజుల కాలంలో 'గ్రామాధిపతిని' ఎలా పిలిచేవారు? **జ: రెడ్డి**

37. 'అమరుక శతకానికి' శృంగార దీపిక అనే పేరుతో వ్యాఖ్యానం చేసిన వారు?

జ: **పెద కోమటి వేమారెడ్డి**

38. శ్రీశైలంలో 'వీరశిరో మండపం' ఎవరు నిర్మించారు? **జ: అనవేమారెడ్డి**

39. 'రణముకుడుపు' అనే భైరవ తాంత్రిక విధానం ఏ రాజుల కాలంలో ప్రాధాన్యం సంతరించుకుంది?

జ: **రేచర్ల వెలమలు**

40. 'రేచర్ల పద్మనాయకులు' ఏ మతాన్ని అధికంగా ఆదరించారు?

జ: **వైష్ణవ మతం**

41. రెడ్డి రాజుల కాలంలో ఎవరు దేశ– విదేశాల్లో నౌకా వ్యాపారం విరివిగా సాగించారు?

జ: **అవచితిప్పయ్య శెట్టి**

42. ఏ రెడ్డిరాజు క్రీ.శ. 1358లో మోటుపల్లి ఓడరేవును ఆధునికీకరించి వర్తకుల కోసం 'అభయశాసనం' పునరుద్ధరించాడు?

జ: **అనవోతారెడ్డి**

43. పల్నాడుసీమలో 'రంభయైన ఏకులు వడుకున్' అని వర్ణించిన కవి ఎవరు?

జ: **శ్రీనాథుడు**

44. 'వేమభూపాల చరిత్ర' అనే గద్యకావ్యాన్ని ఎవరు రచించారు?

జ: **వామనభట్టభాణుడు**

45. 'కైఫీయతులు' అంటే ఏమిటి?

జ: **స్థానిక చరిత్రలు తెలిపేది**

46. 'చాటుకృతులు' అంటే ఏమిటి?

జ: **రాజులను పొగిడే గీతాలు**

47. 'ధర్మ ప్రతిష్ఠాపన గురు' అనే బిరుదున్న రాజు? జ: **ప్రోలయవేమారెడ్డి**

48. రెడ్డిరాజుల చరిత్రలో 'బ్రాహ్మణశక్తి' ఒక అపూర్వ విచిత్రఘట్టమని, అది నభూ తోనభవిష్యత్ అని పేర్కొన్నవారు ఎవరు?

జ: **సురవరం ప్రతాపరెడ్డి**

49. భటవృత్తిమాన్యాలు, మిరాశీలు దేనిని సూచిస్తాయి?

జ: **ఆయగాండ్రకు జీతాలకు బదులు భూముల్ని మాన్యాలుగా ఇవ్వడం**

50. 'కవి సార్వభౌముడు' అనే బిరుదున్న కవి?

జ: **శ్రీనాథుడు**

51. యాజ్ఞవల్క్యస్మృతి, నారదస్మృతి, మితాక్షరి వంటి గ్రంథాలు ఏ అంశాన్ని విశదీ కరిస్తాయి

జ: **న్యాయవ్యవస్థ (నేరాలు – శిక్షలు)**

52. 'గుడి కట్టు లేఖలు', 'దండక వెలలు' లాంటి ఖాతా పుస్తకాలు ఏ అంశాన్ని వివరి స్తాయి?

జ: **గ్రామ సీమల జమా ఖర్చులను**

53. 'సర్వజ్ఞ', 'కల్యాణభూపతి' బిరుదులున్న రాజు? జ: **సింగభూపాలుడు**

54. 'నవనాథచరిత్ర' రచయిత? జ: **గౌరన**

55. 'రత్నపాంచాలిక' అనే సంస్కృత నాటక రచయిత?

జ: **సర్వజ్ఞ సింగభూపాలుడు**

56. సర్వజ్ఞసింగభూపాలుడు సంస్కృత భాష లో రచించిన 'రసార్ణవసుధాకరం' ఏ అం శాన్ని విశదీకరిస్తుంది?

జ: **అలంకారశాస్త్రం**

57. 'సర్వజ్ఞ చక్రవర్తి' అనే బిరుదున్న రెడ్డిరాజు? జ: **పెదకోమటి వేమారెడ్డి**

58. పారాశికమత్తల్లి నర్తనం అనే విదేశీ నృత్యాన్ని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?

జ: **సంగీత చింతామణి**

59. 'వేదాంత దేశికుడు' ఏ మతానికి చెందినవాడు?

జ: **వైష్ణవ మతం**

60. రేచర్ల పద్మనాయకులకు – ముసునూరి కాపయనాయకుడికి మధ్య క్రీ.శ. 1367– 68లో ఎక్కడ

యుద్ధం జరిగింది?

జ: **భీమవరం (పశ్చిమ గోదావరి జిల్లా)**

61. 'మదన విలాస బాణం' అనే సంస్కృత నాటకాన్ని ఎవరు రచించారు?

జ: **నాగనాథుడు**

62. 'చమత్కార చంద్రిక' రచయిత?

జ: **విశ్వేశ్వర కవి**

63. సారంగదేవుని సంగీతరత్నాకరానికి వ్యా ఖ్యానం రాసిన రేచర్ల వెలమ ప్రభువు?

జ: **కుమారసింగ భూపాలుడు**

64. 'కౌలాసదుర్గాన్ని' (నిజామాబాద్) అల్లా ఉద్దీన్ హసన్ గంగూకు సంధి ఫలితంగా అప్పగించిన ముసునూరి నాయకుడెవరు?

జ: **ముసునూరి కాపయనాయకుడు**

65. 'ఆంధ్ర మహాభాగవతం' రచయిత?

జ: **బమ్మెర పోతనామాత్యుడు**

SAKSHI